# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | TGTEL/25/A1737 | వాస్తవాలే వార్తలుగా..

9.2.2026 సోమవారం Monday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 209 | పేజీలు : 12 Pages : 12 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana







# ఉగ్రవాదంపై రాజీ లేదు



4

## ద్వంద్వ ప్రమాణాలకు తావు లేదు

- ముగిసిన ప్రధాని మోదీ మలేషియా పర్యటన
- భారత్-మలేషియా బంధం మరింత బలోపేతం
- విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్

ఉగ్రవాదంపై తమ సందేశం విస్పష్టమని, దానిలో ద్వంద్వ ప్రమాణాలకు/రాజీకి తావే లేదని భారత ప్రధాని నరేంద్రమోదీ స్పష్టంచేశారు. మలేసియా పర్యటనలో భాగంగా ఆదివారం ఆయన పుత్రజయ నగరం వేదికగా ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. సెమీ కండక్టర్లు సహా కీలక రంగాల్లో సహకారానికి సంబంధించి 11 ఒప్పందాలపై వారి సమక్షంలో సంతకాలు జరిగాయి. ఉగ్రవాదంపై పోరులో భారత వైఖరిని మోదీ మరోసారి తేల్చిచెప్పారు. దీనికోసం భారత్, మలేసియాలు నిఘా వర్గాల సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకుంటున్నాయని వెల్లడించారు.



02

## జీవితం సాఫీగా సాగదు

- సర్దుబాటు, పట్టుదల అవసరం
- జెన్‌జీకి రాహుల్ గాంధీ సూచన



## మే 3న నీట్

### మార్చి 9 వరకు దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్:** నీట్-యూజీ 2026 నోటిఫికేషన్ విడుదలైంది. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పరీక్షకు సంబంధించి రిజిస్ట్రేషన్లు ఆదివారం నుంచి ప్రారంభం అయ్యాయి. ఈ పరీక్ష ద్వారా ఎంబీబీఎస్, బీడీఎస్, ఆయుష్ కోర్సులు, బీవీఎస్‌సి, ఏహెచ్, బీహెచ్ఎంఎస్‌తోపాటు బీఎస్సీ నర్సింగ్ (ఎమ్మెన్నెస్) వంటి కోర్సుల్లో సీట్లను భర్తీ చేస్తారు. నేటి నుంచి నీట్ రిజిస్ట్రేషన్లను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) తమ సైట్ neet.nta.nic.inలో ప్రారంభించింది. నెల రోజులపాటు దరఖాస్తు చేసుకోవచ్చు. అంటే వచ్చే మార్చి 8, రాత్రి 9 గంటలవరకు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. అలాగే ఫీజు చెల్లించేందుకు అదే రోజు రాత్రి 11.50 గంటల వరకు అవకాశం ఉంది. అప్లికేషన్లలో పొరపాట్లు సరిదిద్దుకునేందుకు మార్చి 10-12 వరకు అవకాశం ఉంది. మే 3న, ఆదివారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారు.

# జిల్లాల రద్దు ప్రసక్తే లేదు

## ప్రజల సౌకర్యార్థమే జిల్లాల కొనసాగింపు..



- సింగరేణి కార్మికులకు నష్టం కలిగించే నిర్ణయాలు తీసుకోం
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన
- అపోహలు నమ్మవద్దని సీఎం విజ్ఞప్తి



**హైదరాబాద్, ఫిబ్రవరి 9:** తెలంగాణలో కొత్త జిల్లాల రద్దుపై గత కొన్నాళ్లుగా సాగుతున్న ప్రచారానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టమైన ముగింపు పలికారు. రాష్ట్రంలో జిల్లాల సంఖ్యను తగ్గించే ఉద్దేశం ప్రభుత్వానికి ఏమాత్రం లేదని ఆయన తేల్చి చెప్పారు. పరిపాలనను ప్రజల ముంగిటకు తీసుకెళ్లడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, అందువల్ల కొత్త జిల్లాల వ్యవస్థ యథాతథంగా కొనసాగుతుందని ఆయన భరోసా ఇచ్చారు. ముఖ్యంగా జయశంకర్ భూపాలపల్లి వంటి జిల్లాల రద్దుపై వస్తున్న వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. గత ప్రభుత్వం కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం, శాస్త్రీయత లేకుండా జిల్లాలను విభజించినప్పటికీ, ఇప్పుడు వాటిని రద్దు చేయడం వల్ల ప్రజలు దూరభారంతో

మిగతా 2 లో







## ఫోరెన్సిక్ ల్యాబ్ ప్రమాదంపై దుష్ప్రచారం ఆపండి

04

### 'ఓటుకు నోటు' కేసు ఆధారాలు కాలిపోయాయన్నది అసత్యం

- సాక్ష్యాలన్నీ కోర్టుకు ఇచ్చాం.. ఆ వార్తలు నమ్మొద్దు
- ఫోన్ ట్యాపింగ్ కేసు మెటీరియల్స్ సురక్షితం
- కొన్ని డాక్యుమెంట్లు మాత్రమే కాలిపోయాయి..
- డేటాకు నష్టం లేదని స్పష్టీకరణ
- ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ శిఖా గోయల్ వివరణ

వివరాలు 2వ పేజీలో

## సిద్దిపేట జిల్లాలో పెద్దపులి కలకలం

### ఆరు ఆవులపై దాడి



2

**సిద్దిపేట, ఫిబ్రవరి 8:** సిద్దిపేట జిల్లా కోహెడ మండలం ఆరెపల్లి గ్రామ పరిధిలోని చంద్రనాయక్ తండాలో పెద్దపులి కలకలం రేగింది. గ్రామానికి చెందిన మాలోత్ రమేష్ నాయక్ వ్యవసాయ బావి వద్ద పులి దాడి చేసి నాలుగు ఆవులు, రెండు దూడలను చంపింది. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే ఆరెపల్లి సర్పంచ్ బాబుకు సమాచారం అందించారు. ఆయన కోహెడ ఎస్సై అభిలాష్‌కు, అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు, ఫారెస్ట్ అధికారులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అక్కడ లభించిన పులి పాదముద్రలను పరిశీలించిన అధికారులు, సింగారయ్య ప్రాజెక్టు పరిసర ప్రాంతాల నుంచి కూరెళ్ల, తంగళ్ళపల్లి వైపు పెద్దపులి కదిలి వచ్చినట్టు అనుమానాలు వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీశాఖ అధికారులు సూచించారు.



2

## ఎంఐఎం, కాంగ్రెస్ కుట్రలు

### బీజేపీని ఓడించేందుకు వందకోట్ల డీల్

### కేంద్ర మంత్రి బండి సంజయ్

బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు కలిసి రూ.100 కోట్ల డీల్‌తో ఓట్ల కొనుగోలుకు కుట్ర పన్నాయ 3 ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.

## ముగిసిన చందర్ అంత్యక్రియలు

### కన్నీటి పర్యంతమైన ఇస్రోజీవాడి

2





# జీవితం సాఫీగా సాగదు

## సర్దుబాటు, పట్టుదల అవసరం

## జెన్‌జీకి రాహుల్ గాంధీ సూచన

**న్యూఢిల్లీ :** జీవితం ఎప్పుడూ సాఫీగా సాగదని, ఎదురయ్యే పరిస్థితులకు అనుగుణంగా సర్దుబాటు చేసుకుంటూ పట్టుదలతో ముందుకు సాగాలని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జెన్‌జీ విద్యార్థులకు సూచించారు. యూఏఈకి చెందిన పలువురు ఎన్ఆర్ఐ విద్యార్థులతో ఆయన ఇటీవల ముచ్చటించారు. దీనికి సంబంధించిన వీడియోను ఆయన యూట్యూబ్ వేదికగా పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ, జీవిత లక్ష్యాలు, గుర్తింపు, నేటి యువత ఎదుర్కొంటున్న ఒత్తిళ్లపై విద్యార్థులతో విస్తృతంగా చర్చించానన్నారు. ఉద్యోగంఉఅభిరుచుల మధ్య సమతుల్యం, ఆందోళన (యాంగ్జైటీ) వంటి అంశాలు జెన్‌జీకి పెద్ద సవాల్‌గా మారాయని తెలిపారు. కొంతమంది విద్యార్థులు తమలో ఆత్మవిశ్వాసం లోపించిందని, ఇతరులు తమను విమర్శిస్తారేమోనన్న భయం, అభద్రతాభావం ఉన్నట్లు తనతో పంచుకున్నారని చెప్పారు. ఏ పరిస్థితిలోనైనా వ్యక్తి తనకు తాను నిజాయతీగా ఉండటం అత్యంత ముఖ్యమని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ప్రపంచం నిన్ను ఎవరో నిర్వచించేందుకు ప్రయత్నించినా, నీ అసలైన గుర్తింపును నీవే నిలుపుకోవాలని సూచించారు. ఒక వ్యక్తి సామర్థ్యం అతడు ఊహించినదానికంటే ఎంతో ఎక్కువగా ఉంటుందని, భారత్ జోడో యాత్ర సందర్భంగా తాను ఈ సత్యాన్ని గ్రహించినట్లు తెలిపారు. ఆ యాత్రలో భాగంగా వివిధ వర్గాల ప్రజలతో మమేకమయ్యానని, ప్రతి ఒక్కరికీ తమదైన జీవన ప్రయాణం ఉంటుందని అర్థమైందని రాహుల్ గాంధీ చెప్పారు. యువత తమపై విశ్వాసం పెంచుకొని ధైర్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎంఐఎం, కాంగ్రెస్ కుట్రలు

## బీజేపీని ఓడించేందుకు వందకోట్ల డీల్

## కేంద్ర మంత్రి బండి సంజయ్



**కరీంనగర్, ఫిబ్రవరి 9 :** "కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల వేళ నగరంలో కబడ్డీ ఆట మొదలైంది. ఒకవైపు 'ఇండియా' టీం పక్షాన బీజేపీ ఆడుతుంటే, మరోవైపు 'పాకిస్తాన్' టీం పక్షాన కాంగ్రెస్, ఎంఐఎంలు చేతులు కలిపాయి" అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం సాయంత్రం కరీంనగర్‌లో సుమారు 50 వేల మంది కార్యకర్తలతో నిర్వహించిన "విజయ సంకల్ప ర్యాలీ" జనసంద్రమైంది. టవర్ సర్కిల్ వద్ద జరిగిన బహిరంగ సభలో బండి సంజయ్ ప్రతిపక్షాలపై నిప్పులు చెరిగారు. కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ 50 సీట్లు గెలవబోతోందని సర్వేలు తేల్చడంతో కాంగ్రెస్, ఎంఐఎం నేతల వెన్నులో వణుకు మొదలైందని బండి సంజయ్ ఆరోపించారు. "బీజేపీని ఎలాగైనా ఓడించాలని నిన్న రాత్రి కాంగ్రెస్, ఎంఐఎం నేతలు రహస్యంగా సమావేశమై రూ. 100 కోట్ల డీల్ (మ్యాచ్ ఫిక్సింగ్) కుదుర్చుకున్నారు. ఈ డబ్బుతో ఓట్లు కొనాలని కుట్ర చేస్తున్నారు. వాళ్లు ఎన్ని ఎత్తులు వేసినా, ఫిబ్రవరి 11న జరిగే ఫైనల్‌లో కబడ్డీ కప్పు గెలిచేది బీజేపీయే" అని ధీమా వ్యక్తం చేశారు. తనపై అసదుద్దీన్ ఓవైసీ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ.. "బీజేపీ నేతలకు కుటుంబం కంటే దేశం, ధర్మమే ముఖ్యం. రామాయణంలో రాముడికి రావణుడు, మహాభారతంలో పాండవులకు కౌరవులు ఎలా గుర్తొచ్చారో.. ఈ బండి సంజయ్‌కు ఓవైసీ అలాగే గుర్తుకొస్తున్నాడు. రావణుడు, కౌరవులకు పట్టిన గతే ఎంఐఎంకు కూడా పట్టిస్తాం" అని హెచ్చరించారు. ఓటమి భయంతోనే ఓవైసీ కరీంనగర్‌కు పరుగెత్తుకొచ్చారని ఎద్దేవా చేశారు. కరీంనగర్ సర్వనాశనం కాకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ రక్షణ కవచంలా నిలబడాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు. రాబోయే రెండు రోజులు యువత, సోషల్ మీడియా కార్యకర్తలు ప్రతి బస్తీని దత్తత తీసుకుని విపక్షాల కుట్రలను ప్రజలకు వివరించాలని కోరారు. కులాలు, వర్గాల పేరుతో విడిపోకుండా, హిందూ సమాజాన్ని దృష్టిలో ఉంచుకుని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. బీజేపీ తెలంగాణ ఇంఛార్జ్ ఆశీష్ షెల్లార్, మాజీ ఎంపీ నవనీత్ కౌర్ ఈ ర్యాలీలో ప్రధాన ఆకర్షణగా నిలిచారు. వేలాది మంది మహిళలు కాషాయ పగిడీలు ధరించి 'జై మోదీ.. జై బండి సంజయ్' అంటూ చేసిన నినాదాలతో కలెక్టరేట్ నుండి టవర్ సర్కిల్ వరకు రహదారులన్నీ కిక్కిరిసిపోయాయి. మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే కేంద్రం నుండి భారీగా నిధులు తెచ్చి నగరాన్ని అభివృద్ధి చేస్తానని బండి సంజయ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.



# జిల్లాల రద్దు ప్రసక్తే లేదు

మొదటి పేజీ తరువాయి

ఇబ్బందులు పడతారని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. "ప్రజల సౌకర్యం కోసం ఏర్పడిన జిల్లాలను రద్దు చేయడం వల్ల మళ్లీ పాత ఇబ్బందులు వస్తాయి. ప్రజలను గోస పెట్టడం మా ప్రభుత్వ ఉద్దేశం కాదు" అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అయితే, జిల్లాల సంఖ్యను మార్చకపోయినా, పరిపాలనలో కొన్ని కీలక మార్పులు చేస్తామని సీఎం వెల్లడించారు. కొన్ని జిల్లాల్లో జనాభా, భౌగోళిక పరిస్థితుల మధ్య సమతుల్యత లేదని, దీనిపై అధ్యయనం చేయడానికి ఒక ఉన్నత స్థాయి జ్యుడీషియల్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కమిషన్ క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల అభిప్రాయాలను సేకరిస్తుందని, అవసరమైతే కేవలం సరిహద్దుల సవరణ మాత్రమే చేపడతామని వివరించారు. ఈ ప్రక్రియ అంతా అత్యంత పారదర్శకగా, అసెంబ్లీలో చర్చించిన తర్వాతే జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. జిల్లాల రద్దుపై సోషల్ మీడియాలో, రాజకీయ వర్గాల్లో వస్తున్న వార్తలు కేవలం ప్రజలను అయోమయానికి గురిచేయడానికేనని, అలాంటి విష ప్రచారాలను ఎవరూ నమ్మవద్దని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రతి జిల్లాలో కలెక్టరేట్లు, ఎస్పీ కార్యాలయాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా చూస్తామని, ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత వేగంగా అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చేసిన ఈ అధికారిక ప్రకటనతో జిల్లాల భవితవ్యంపై నెలకొన్న సందిగ్ధతకు



పూర్తిగా తెరపడింది.

### కావాలనే కొందరి దుష్ప్రచారం

కొద్ది రోజులుగా భూపాలపల్లి జిల్లాను రద్దు చేస్తారంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కేవలం ప్రభుత్వంపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్న కొందరు వ్యక్తులు ఇలాంటి అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. జిల్లాల సరిహద్దుల మార్పులు లేదా రేషనలైజేషన్ అవసరమనిపిస్తే.. ఆ విషయాన్ని ముందుగా ప్రజల దృష్టికి తీసుకువస్తామని తెలిపారు. అసెంబ్లీ వేదికగా చర్చించి, ప్రతిపక్షాల సూచనలు, అందరి అభిప్రాయాలు తీసుకున్నాకే దీనిపై ఏదైనా నిర్ణయం ఉంటుందని హామీ ఇచ్చారు. సింగరేణి కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి నష్టం చేసే పనులు చేయబోమని భరోసా ఇచ్చారు. సింగరేణి సంస్థను, కార్మికులను కాపాడుకోవడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కార్మికులకు మేలు జరిగేలా నిర్ణయాలు ఉంటాయే తప్ప, వారికి ఇబ్బంది కలిగించే చర్యలు ఉండవని స్పష్టం చేశారు. అయితే ఇటీవల మెడికల్ బోర్డు విషయంలో కొందరు ఉద్దేశపూర్వకంగా విషం చిమ్ముతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ స్వలాభం కోసం కార్మికులను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారాలు చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సింగరేణి ప్రాంత అభివృద్ధికి, కార్మికుల కుటుంబాల శ్రేయస్సుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు.

# ఫోరెన్సిక్ ల్యాబ్ ప్రమాదంపై దుష్ప్రచారం ఆపండి

- 'ఓటుకు నోటు' కేసు ఆధారాలు కాలిపోయాయన్నది అసత్యం
- సాక్ష్యాలన్నీ 2021లోనే కోర్టుకు ఇచ్చాం.. ఆ వార్తలు నమ్మొద్దు
- ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించిన మెటీరియల్స్ కూడా సురక్షితం
- కొన్ని డాక్యుమెంట్లు మాత్రమే కాలిపోయాయి..
- డేటాకు నష్టం లేదని స్పష్టీకరణ
- ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ శిఖా గోయల్






**హైదరాబాద్, ఫిబ్రవరి 8:** హైదరాబాద్ నాంపల్లిలోని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (ఎఫ్ఎస్ఎల్)లో శనివారం ఉదయం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో, గతంలో సంచలనం సృష్టించిన 'ఓటుకు నోటు', 'ఫోన్ ట్యాపింగ్' కేసులకు సంబంధించిన కీలక ఆధారాలు కాలిపోయాయంటూ సోషల్ మీడియాలో, కొన్ని మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారాన్ని ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ శిఖా గోయల్ తీవ్రంగా ఖండించారు. కీలక కేసులకు సంబంధించిన ఆధారాలన్నీ సురక్షితంగా ఉన్నాయని, ఎలాంటి డేటా నష్టం జరగలేదని ఆమె స్పష్టం చేశారు. శనివారం ఉదయం 10:08 గంటల సమయంలో ల్యాబ్ కార్యాలయంలోని సీజ్డ్ ప్రాపర్టీస్ విభాగంలో మంటలు చెలరేగాయి. అక్కడి సిబ్బంది గమనించి వెంటనే అప్రమత్తమైనప్పటికీ, మంటలు వేగంగా ల్యాబ్‌తో పాటు శిక్షణా కేంద్రానికి వ్యాపించాయి. ఈ ప్రమాదంలో కొన్ని అనాలసిస్ డాక్యుమెంట్ ఫైళ్లు మాత్రమే దగ్ధమయ్యాయని, వాటిని కూడా రికవరీ చేసే ప్రక్రియ కొనసాగుతోందని శిఖా గోయల్ వివరించారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని, ప్రాణనష్టం జరగలేదని తెలిపారు. ముఖ్యంగా, తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర ప్రకంపనలు రేపిన 2015 నాటి 'ఓటుకు నోటు' కేసుకు సంబంధించిన ఆధారాలు ధ్వంసమయ్యాయని వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని ఆమె తేల్చిచెప్పారు. ఆ కేసుకు సంబంధించిన 16 మెటీరియల్ ఆబ్జెక్టులను 2015లోనే స్వీకరించి, పరీక్షించిన తర్వాత 2021 మార్చిలోనే ఏసీబీ కోర్టుకు తిరిగి సమర్పించామని స్పష్టం చేశారు. ప్రమాదం జరిగినప్పుడు ఈ కేసుకు సంబంధించిన ఒక్క ఆధారం కూడా ఎఫ్ఎస్ఎల్‌లో లేదని ఆమె తెలిపారు. అదేవిధంగా, ఇటీవలి ఫోన్ ట్యాపింగ్ కేసుకు (పంజాగుట్ట పీఎస్ క్రైమ్ నెం. 243/2024) సంబంధించి మార్చి 2024 నుంచి జనవరి 2026 మధ్య అందిన 132 మెటీరియల్ ఆబ్జెక్టులను పూర్తిగా పరిశీలించామని, వాటన్నింటినీ సురక్షితంగా వెలికితీశామని గోయల్ చెప్పారు. వాటి నివేదికలు ఇప్పటికే కొన్ని కోర్టుకు సమర్పించగా, మరికొన్ని సిద్ధమవుతున్నాయని అన్నారు. ఒకవేళ ఏవైనా డాక్యుమెంట్లు కాలిపోయినా, వాటి డేటాను తిరిగి పొందే సాంకేతిక సామర్థ్యం తమ బృందానికి ఉందని, ఆధారాల భద్రత విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉంటామని ఆమె హామీ ఇచ్చారు. ల్యాబ్‌లో కాలిపోయినవి ఇప్పటికే కోర్టులకు సమర్పించిన డాక్యుమెంట్ల కాపీలేనని, ఒరిజినల్స్ కోర్టు వద్ద భద్రంగా ఉంటాయని ఆమె పునరుద్ఘాటించారు. ఈ అగ్నిప్రమాదంపై సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# ఉగ్రవాదంపై రాజీ లేదు.. ద్వంద్వ ప్రమాణాలకు తావు లేదు

## ముగిసిన ప్రధాని మోదీ మలేషియా పర్యటన

## భారత్-మలేషియా బంధం మరింత బలోపేతం

## విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్

**కౌలాలంపూర్:** ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తుతం మలేషియా పర్యటనలో ఉన్నారు. ఆదివారం ఆయన ఆ దేశ ప్రధాని అన్వర్ ఇబ్రహీంతో 'పుత్రజయ'లో కీలక భేటీ నిర్వహించారు. రక్షణ, భద్రత, ఆర్థిక రంగాల్లో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని బలోపేతం చేసుకోవడమే లక్ష్యంగా ఈ చర్చలు సాగాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ అంతర్జాతీయ వేదికపై మరోసారి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తన గళాన్ని వినిపించారు. 'ఉగ్రవాదం విషయంలో మా సందేశం చాలా స్పష్టం.. ఇందులో ద్వంద్వ ప్రమాణాలకు తావులేదు, రాజీ పడే ప్రసక్తే లేదు' అని ఆయన స్పష్టం చేశారు. ఉగ్రవాదంపై పోరులో ఇరు దేశాలు పరస్పరం సమాచారాన్ని పంచుకోవాలని, భద్రతా పరమైన సహకారాన్ని పెంచుకోవాలని అన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఇంజిన్‌గా మారుతున్నదని, ఆసియా దేశాల (ఆసియాన్) సహకారంతో ఈ ప్రాంతంలో శాంతి, స్థిరత్వాల కోసం భారత్ కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. ఇరు దేశాల మధ్య ఉన్న సముద్ర తీర సంబంధాలను, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రధాని మోదీ ఈ సందర్భంగా గుర్తుచేశారు. భారత్ వెలుపల అత్యధికంగా భారత సంతతి ప్రజలు నివసిస్తున్న రెండో దేశం మలేషియా అని పేర్కొంటూ, ఇరు దేశాల మధ్య ఉన్న ప్రత్యేక అనుబంధాన్ని ఆయన గుర్తు చేశారు. కాగా భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని సెమీకండక్టర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ టెక్నాలజీ రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించుకోవాలని ఇరు దేశాల అధినేతలు నిర్ణయించారు. రక్షణ రంగంలో సహకారాన్ని కేవలం కొనుగోళ్లకే పరిమితం చేయకుండా, సమగ్రంగా మార్చాలని మోదీ పిలుపునిచ్చారు. సెమీకండక్టర్లు, ఆరోగ్యం, ఆహార భద్రత తదితర కీలక రంగాలలో సరికొత్త ఆవిష్కరణల దిశగా అడుగులు వేయాలని నిర్ణయించారు. మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం మాట్లాడుతూ.. వాణిజ్యం, పెట్టుబడులు, కనెక్టివిటీ రంగాల్లో భారత్ సాధిస్తున్న వృద్ధిని అభినందించారు.



శనివారం కౌలాలంపూర్ చేరుకున్న ప్రధాని మోదీకి మలేషియా ప్రభుత్వం అపూర్వ స్వాగతం పలికింది. విమానాశ్రయంలో ప్రధాని అన్వర్ ఇబ్రహీం స్వయంగా మోదీని ఆహ్వానించడం విశేషం. ఆదివారం ఉదయం పెర్దానా పుత్రలో ప్రధానికి ఘనంగా గౌరవ వందనం (గార్డ్ ఆఫ్ హానర్) సమర్పించారు. ఈ పర్యటన ఇరు దేశాల మధ్య నాగరికత, చారిత్రక,ప్రజల మధ్య ఉన్న సంబంధాలను మరింత దృఢ పరుస్తుందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు.

# ముగిసిన చందర్ అంత్యక్రియలు

## కన్నీటి పర్యంతమైన ఇస్రోజీవాడి

కామారెడ్డి, ఫిబ్రవరి 8: మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లాలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన మావోయిస్టు నేత లోకోటి చందర్ అలియాస్ స్వామి మృతదేహం ఆదివారం ఆయన స్వగ్రామమైన తెలంగాణ రాష్ట్రంలోని కామారెడ్డి మండలం ఇస్రోజీవాడికి చేరుకుంది. చందర్ మృతదేహాన్ని చూడగానే కుటుంబసభ్యులు, గ్రామస్థులు కన్నీరుమున్నీరయ్యారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. చందర్ అంత్యక్రియల నేపథ్యంలో వివిధ జిల్లాల నుంచి పౌరహక్కుల సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో ఇస్రోజీవాడికి తరలివచ్చారు. చందర్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, దశాబ్దాలుగా ప్రజా సమస్యల కోసం పోరాడిన వ్యక్తిని కోల్పోవడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా పౌరహక్కుల సంఘం నేతలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. గడ్చిరోలిలో జరిగిన ఏడుగురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్ పూర్తిగా బూటకమని వారు ఆరోపించారు. ఈ ఘటనపై తక్షణమే ఉన్నత స్థాయి న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అడవి బిడ్డలను, విప్లవకారులను లక్ష్యంగా చేసుకుని నిర్వహిస్తున్న'ఆపరేషన్ కగార్'ను తక్షణమే నిలిపివేయాలని నినదించారు. ప్రభుత్వాలు తుపాకీ గుళ్లతో సమస్యలను పరిష్కరించలేవని, నిర్బంధాలను ఆపాలని ఈ సందర్భంగా నేతలు డిమాండ్ చేశారు. భారీగా తరలివచ్చిన జనం మధ్య మావోయిస్టు చందర్ అంత్యక్రియలు నిర్వహించారు.

# సూర్య పరుగులు ప్రత్యేకం: అశ్విన్

టీ20 ప్రపంచకప్‌లో భాగంగా యూఎస్‌ఏతో శనివారం రాత్రి జరిగిన మ్యాచ్‌లో సూర్యకుమార్ యాదవ్ (రాబతీఝునెబఝితీ్ఖఝుజ) జట్టును ఓటమి నుంచి కాపాడాడు. కష్ట సమయంలో తనదైన శైలిలో బ్యాటింగ్ చేసి.. 49 బంతుల్లో 84 పరుగులతో అజేయంగా నిలిచాడు. మొత్తం భారత జట్టు స్కోర్‌లో 52 శాతం పరుగులు సూర్య బ్యాట్ నుంచే రావడం విశేషం. భారత్ 77/6 స్థితి నుంచి 161 పరుగులకు చేరడంలో, జట్టు విజయం సాధించడంలో సూర్య కీలక పాత్ర పోషించాడు. మ్యాచ్ అనంతరం భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సూర్య ఇన్నింగ్స్‌పై ప్రశంసలు కురిపించాడు. గతేడాది నిరాశాజనక ఫామ్ తర్వాత సూర్య.. తిరిగి ఫామ్‌లోకి వచ్చాడని కొనియాడాడు. సూర్య.. వికెట్ల వెనుక నుంచి పరుగులు రాబట్టడం ఈ మ్యాచ్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని చెప్పాడు. తన యూట్యూబ్ ఛానల్ 'యాష్ కి బాత్' కార్యక్రమంలో అశ్విన్ మాట్లాడాడు. "మొదట అమెరికా జట్టును అభినందించాల్సిందే. వాంఖడే స్టేడియం లాంటి సాధారణ బ్యాటింగ్‌కు అనుకూలమైన మైదానంలోనూ ఆ జట్టు బౌలర్లు సరైన ప్రణాళికతో వచ్చారు. షార్ట్ వేగంగా బంతులు వేయలేదు. కానీ, కట్టర్లు.. వేరియంట్స్‌తో బౌలింగ్ చేశాడు. సూర్య కోసం ప్రత్యేక ప్రణాళికతో బౌలింగ్ చేసినట్లు అర్థమవుతుంది. సూర్య క్రీజులోకి వచ్చాక మొదట ఆచితూచి ఆడాడు. పరుగులు తీసేందుకు కొంత ఇబ్బంది పడ్డాడు. 31 బంతుల్లో 45 పరుగులు చేయగలిగాడు. డెత్ ఓవర్లలో విజృంభించి.. 16 బంతుల్లోనే 38 పరుగులు రాబట్టాడు. అమెరికా జట్టులో ఉత్తమ బౌలరైన సౌరభ్ నేత్రావల్కర్‌ను ధైర్యంగా ఎదుర్కొన్నాడు. సూర్య చేసిన పరుగుల్లో 37 శాతం స్కోర్ వికెట్ల వెనుక నుంచే రావడం విశేషం. ఇది నిజమైన 360 డిగ్రీ మాస్టర్ క్లాస్ బ్యాటింగ్. గతంలో కొన్ని జట్లు ఆ ఏరియాలోనే సూర్యని కట్టడి చేశాయి. కానీ, ఈ మ్యాచ్‌లో అతడు సమయం తీసుకున్నా.. మంచి ఫామ్‌లోకి వచ్చాడు. కెప్టెన్‌గా అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు"అని అశ్విన్ తెలిపాడు.





# స్వదేశానికి పిలగాండ్లు

## ముంబై విమానాశ్రయంలో జగజ్జేతలకు ఘన స్వాగతం



అండర్ -19 వన్డే ప్రపంచకప్ విజేత భారత జట్టు సగర్వంగా స్వదేశంలో అడుగుపెట్టింది. ఆరోసారి రికార్డు టైటిల్‌తో యావత్ భారతావని గర్వపడేలా చేసిన ఆయుశ్ మాత్రే బృందం ఆదివారం ముంబై విమానాశ్రయంలో దిగింది. జగజ్జేతలుగా తిరిగొచ్చిన టీమిండియా క్రికెటర్లకు కుటుంబ సభ్యులు, ఎయిర్‌పోర్ట్ సిబ్బంది, అభిమానులు ఘన స్వాగతం పలికారు. సొంతగడ్డపై తమను ఘనంగా ఆహ్వానించడంపై యువ క్రికెటర్లు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. అండర్ -19 ఛాంపియన్లుగా స్వదేశం విచ్చేసిన భారత క్రికెటర్లను చూసి కుటుంబసభ్యులు పొంగిపోయారు. టీమిండియా విజయంలో కీలకమైన కెప్టెన్ ఆయుశ్ మాత్రే, వైభవ్ సూర్యవంశీ, అభిగ్యాన్ కుందు, హెనిల్ పటేల్ ముంబై విమానాశ్రయం చేరుకున్నారు. వారిని చూసేందుకు మీడియా, అభిమానులు భారీగా తరలి వచ్చారు. ఈ సందర్భంగా.. మీడియావాళ్లైతే విశ్వవిజేతలను మాట్లాడించేందుకు పోటీపడ్డారు. పేసర్ హెనిల్ పటేల్ మాట్లాడుతూ.. దేశం కోసం వరల్డ్‌కప్ గెలవాలని అందరం లక్ష్యంగా పెట్టుకున్నాం. అనుకున్నట్టే సాధించాం. నా తదుపరి లక్ష్యం సీనియర్ జట్టుకు ఆడడమే అని చెప్పాడు. వికెట్ కీపర్ అభిగ్యాన్ కుందు స్పందిస్తూ.. ప్రపంచకప్ గెలిచినందుకు తమకు ఎంతో గర్వంగా ఉందని అన్నాడు. ఇక కెప్టెన్ ఆయుష్ మాత్రే తండ్రి యోగేశ్ కమలాకర్ మాత్రే పట్టలేనంత సంతోషంగా ఉందన్నాడు. అండర్-19 ప్రంపచకప్ గెలుపొందడం ద్వారా ఆయుశ్ దేశమంతా గర్వపడేలా చేశాడు అని ఆయన పేర్కొన్నాడు.

# అఫ్ఘనిస్తాన్‌పై కివీస్ గెలుపు

టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా చెన్నైలోని చెపాక్ స్టేడియం వేదికగా జరిగిన ఉత్కంఠభరిత పోరులో న్యూజిలాండ్ జట్టు అద్భుత విజయాన్ని సాధించింది. ఆఫ్ఘనిస్తాన్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని కివీస్ వేటగాళ్లు రికార్డు స్థాయిలో ఛేదించారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్‌కు దిగిన ఆఫ్ఘనిస్తాన్ జట్టుకు కివీస్ బౌలర్లు ఆరంభంలోనే షాకిచ్చారు. ఇన్నింగ్స్ నిలకడగా సాగుతున్న సమయంలో ఓపెనర్లు రహ్మానుల్లా గుర్బాజ్ (27), ఇబ్రహీం జద్రాన్ (10) తక్కువ వ్యవధిలోనే పెవిలియన్ చేరారు. పవర్‌ప్లే ముగిసే సమయానికి ఆఫ్ఘన్ జట్టు 44 పరుగులకే 2 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే మూడో స్థానంలో వచ్చిన గుల్బదిన్ నైబ్ కివీస్ బౌలర్లపై ఎదురుదాడికి దిగాడు. కేవలం 35 బంతుల్లో 3 ఫోర్లు, 4 భారీ సిక్సర్లతో 63 పరుగులు చేసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. అతనికి తోడుగా సెదికుల్లా అటల్ (29) బాధ్యతాయుతంగా ఆడటంతో ఆఫ్ఘనిస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 182 పరుగుల భారీ స్కోరు సాధించింది. 183 పరుగుల కఠినమైన లక్ష్యంతో బరిలోకి దిగిన




న్యూజిలాండ్‌కు రెండో ఓవర్లోనే ఆఫ్ఘన్ స్పిన్నర్ ముజీబ్ ఉర్ రహ్మాన్ చుక్కలు చూపించాడు. వరుస బంతుల్లో ఫిన్ అలెన్ (1), రచిన్ రవీంద్ర (0)లను అవుట్ చేసి కివీస్‌ను 14 పరుగులకే 2 వికెట్ల నష్టంతో ఆత్మరక్షణలో నెట్టాడు. ఈ క్లిష్ట సమయంలో టిమ్ సిఫెర్ట్, గ్లెన్ ఫిలిప్స్ జోడి ఇన్నింగ్స్‌ను అద్భుతంగా నిర్మించింది. సీఫెర్ట్ కేవలం 42 బంతుల్లో 65 పరుగులు (7 ఫోర్లు, 3 సిక్సర్లు) చేసి జట్టును విజయపథంలో నడిపించాడు. ఫిలిప్స్ కూడా 25 బంతుల్లో 42 పరుగులతో మెరుపులు మెరిపించడంతో కివీస్ ఇన్నింగ్స్ ఊపందుకుంది. వీరిద్దరూ మూడో వికెట్‌కు 74 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. మిడిల్ ఓవర్లలో రషీద్ ఖాన్, ముజీబ్‌లు వికెట్లు తీస్తూ ఒత్తిడి పెంచినప్పటికీ, కివీస్ బ్యాటర్లు ఏమాత్రం తగ్గలేదు. మార్క్ చాప్‌మన్ (28) విలువైన పరుగులు జోడించగా.. చివర్లో డారిల్ మిచెల్ (25 నాటౌట్), కెప్టెన్ మిచెల్ సాంట్నర్ (17 నాటౌట్) బాధ్యతాయుతమైన ఆట తీరును ప్రదర్శించారు. కివీస్ మరో 13 బంతులు మిగిలి ఉండగానే 17.5 ఓవర్లలో లక్ష్యాన్ని చేరుకుంది. టీ20 ఇంటర్నేషనల్ క్రికెట్‌లో 175 కంటే ఎక్కువ పరుగులు చేసిన తర్వాత ఆఫ్ఘనిస్తాన్ ఓడిపోవడం ఇదే తొలిసారి. అలాగే ఆఫ్ఘన్‌పై టీ20ల్లో ఇదే అత్యంత విజయవంతమైన రన్ చేజ్ (183)గా రికార్డులకు ఎక్కింది.




# ఇంగ్లండ్‌కు నేపాల్ చుక్కలు

## కానీ.. చివరికి ఇంగ్లిష్ జట్టు విజయం

టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా ముంబైలోని వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టుకు నేపాల్ చుక్కలు చూపించింది. పసికూన నేపాల్ అద్భుత పోరాట పటిమను కనబరిచినప్పటికీ.. చివరి బంతి వరకు సాగిన ఈ ఉత్కంఠ పోరులో ఇంగ్లాండ్ కేవలం 4 పరుగుల తేడాతో గట్టెక్కింది. సామ్ కరన్ ఆఖరి ఓవర్‌లో అద్భుతంగా బౌలింగ్ చేసి ఇంగ్లాండ్‌ను పరాభవం నుంచి కాపాడారు. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ జట్టుకు ఆరంభంలోనే నేపాల్ బౌలర్లు షాకిచ్చారు. ఓపెనర్ ఫిల్ సాల్ట్ (1) త్వరగానే ఔట్ కాగా.. కెప్టెన్ జోస్ బట్లర్ (26) కాసేపు మెరిసి వెనుదిరిగాడు. 57 పరుగులకే 3 వికెట్లు కోల్పోయిన కష్టాల్లో ఉన్న ఇంగ్లాండ్‌ను జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్ ఆదుకున్నారు. బెథెల్ (55 పరుగులు, 35 బంతుల్లో), హ్యారీ బ్రూక్ (53 పరుగులు, 32 బంతుల్లో) అర్ధ సెంచరీలతో రాణించారు. చివర్లో విల్ జాక్స్ కేవలం 18 బంతుల్లో 39 పరుగులు చేయడంతో ఇంగ్లాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 184 పరుగులు చేయగలిగింది. అనంతరం 185 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నేపాల్ ఏమాత్రం బెదరలేదు. ఓపెనర్ కుశాల్ భుర్తెల్ (29) జోఫ్రా ఆర్చర్ ఓవర్‌లో వరుసగా మూడు ఫోర్లు బాది ఇంగ్లాండ్‌కు హెచ్చరికలు పంపాడు. ఆ తర్వాత కెప్టెన్ రోహిత్ పౌడెల్ (39), దిపేంద్ర సింగ్ ఐరీ (44 పరుగులు, 29 బంతుల్లో) ఇంగ్లాండ్ స్పిన్నర్లను ఉతికి ఆరేశారు. అదిల్ రషీద్ వేసిన ఒకే ఓవర్‌లో 19 పరుగులు రావడంతో వాంఖడే మైదానం నేపాల్ అభిమానుల కేకలతో మారుమోగిపోయింది. చివరి 3 ఓవర్లలో నేపాల్ విజయానికి 38 పరుగులు అవసరమైన దశలో లోకేష్ బామ్ సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. దీంతో సమీకరణం చివరి ఓవర్‌లో 10 పరుగులకు చేరుకుంది. సామ్ కరన్ వేసిన ఆఖరి ఓవర్‌లో మొదటి ఐదు బంతులు చాలా కట్టుదిట్టంగా పడ్డాయి. చివరి బంతికి 6 పరుగులు అవసరమైన సమయంలో లోకేష్ బామ్ కేవలం ఒక్క పరుగు మాత్రమే తీయగలిగాడు. ఫలితంగా నేపాల్ 180 పరుగుల వద్ద నిలిచిపోయింది. ఇంగ్లాండ్ 4 పరుగుల తేడాతో అతికష్టం మీద విజయాన్ని అందుకుంది.

# శ్రీలంక శుభారంభం

### ఐర్లాండ్‌పై విజయం



టీ20 ప్రపంచకప్‌లో శ్రీలంక శుభారంభం చేసింది. కొలంబో వేదికగా ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 20 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 163 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనకు దిగిన ఐర్లాండ్ 19.5 ఓవర్లలో 143 పరుగులకు ఆలౌటైంది. రాస్ అదైర్ (34), హ్యారీ టెక్టార్ (40), టకెర్ (21) మినహా మిగతా వారెవరూ పెద్దగా రాణించలేదు. శ్రీలంక బౌలర్లలో మహీశ్ తీక్షణ, హసరంగ చెరో 3 వికెట్లు పడగొట్టగా పతిరణ 2, చామీర, దునిత్ ఒక్కో వికెట్ తీశారు. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన శ్రీలంక ప్రత్యర్థి జట్టుకు మంచి లక్ష్యాన్నే నిర్దేశించింది. కుశాల్ మెండిస్ (56) అర్ధశతకంతో మెరిశాడు. కమిందు మెండిస్ (44), పథుమ్ నిశ్శంక (24) కీలక ఇన్నింగ్స్ ఆడారు. ఐర్లాండ్ బౌలర్లలో మెక్‌కర్తీ, డాక్రెల్ చెరో 2 వికెట్లు పడగొట్టగా, మార్క్ అదైర్, డెలానీ ఒక్కో వికెట్ తీశారు.

# టీమిండియా ఇంకా నేర్చుకోవాలి: గావస్కర్

భారత్ మరింత మెరుగ్గా తన బ్యాటింగ్ ప్రణాళికలను రూపొందించుకోవాలని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సునీల్‌గావస్కర్ సూచించాడు. 'నా దృష్టిలో 160 స్కోర్ చేయడం తేలిక కాదు. టీమ్‌ఇండియా మంచి మార్జిన్‌తోనే (29 పరుగులు) గెలిచింది. అయితే భారతజట్టు ఈ మ్యాచ్ నుంచి చాలా నేర్చుకోవాలి. బ్యాటింగ్ డెప్త్ ఉంది. కానీ పవర్‌ప్లేలో తేలిగ్గా వికెట్లు సమర్పించుకోవడం సమంజసం కాదు' అని సునీల్ గావస్కర్ పేర్కొన్నాడు. 'ఎనిమిది మంది బ్యాటర్లతో భారత్ బరిలోకి దిగితే, ముగ్గురు మాత్రమే బౌలర్లుంటారు. 7 - 8 ఓవర్లలోనే నాలుగు వికెట్లు కోల్పోతే జట్టుకు పెద్ద సమస్య అవుతుంది. పవర్‌ప్లే ఆరు ఓవర్లు ఉంటుందనేది వాస్తవమే. కానీ జట్టులో.. ఎనిమిది మంది బ్యాటర్లుంటే అందులో నలుగురి వికెట్లను పవర్‌ప్లేలోనే కోల్పోవడం కరెక్ట్ కాదు. అలా అయితే మనల్ని మనమే ఒత్తిడిలోకి నెట్టుకున్నట్లవుతుంది' అని సునీల్ గావస్కర్ విశ్లేషించాడు.

# గంభీర్-కోహ్లీ మధ్య విభేదాల్లేవ్: బీసీసీఐ

ప్రస్తుత భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్, మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీల సఖ్యతపై ఎప్పటి నుంచో పెద్ద చర్చే సాగుతోంది. ఐపీఎల్‌లో చోటు చేసుకున్న ఘర్షణల అనంతరం వీరిద్దరి మధ్య విభేదాలున్నాయని గట్టిగానే ప్రచారం జరిగింది. గంభీర్ టీమ్‌ఇండియా హెడ్ కోచ్‌గా మారిన తర్వాత మొదట్లో సవ్యంగానే ఉందనిపించినా.. ఇద్దరు కలిసి మాట్లాడుకోకపోవడం, ఒకరినొకరు పట్టించుకోకపోవడం వంటివి జరిగాయి. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరలయ్యాయి. అయితే, ఈ అంశంపై బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా తొలిసారిగా స్పందించారు. ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. గంభీర్, కోహ్లీ మధ్య ఎలాంటి గొడవలు లేవని, వారు గొడవ పడటం తాను ఎప్పుడూ చూడలేదని అన్నారు. వారిద్దరి మధ్య మంచి స్నేహపూర్వక బంధం ఉందన్నారు. కోహ్లీని గంభీర్ వన్డే జట్టు నుంచి తప్పించాలని చూస్తున్నాడన్న ప్రచారాన్ని సైకియా ఖండించారు. అలాంటి అభిప్రాయం కొందరిలో ఉండొచ్చన్నారు. అయితే, కోహ్లీ ఎప్పుడూ జట్టులోనే ఉన్నాడని, గంభీర్ కూడా జట్టుతోనే ఉన్నాడని తెలిపారు. ఆ ప్రచారంలో నిజం లేదని వెల్లడించారు. కోహ్లీని టెస్టు క్రికెట్ నుంచి బలవంతంగా రిటైర్ చేయించారనే ఊహాగానాలు అప్పట్లో వచ్చాయి.



సంపాదకీయం

# విపక్షంగా కాంగ్రెస్ వైఫల్యం

దేశంలో రాజకీయ నేతలు బానిస భాజాలంతో బతుకుతున్నారు. అధికారపక్షంపై బట్టకాల్చి మీద పడేస్తే.. తరవాత అధకారం మనదే అన్న ధోరణిలో ఉన్నారు. ఎవరి లక్ష్యమైనా అధికారమే. అధికారంలో ఉన్నవారు దానిని కాపాడుకునే ప్రయత్నం..లేనివారు అధికారంలోకి వచ్చే ప్రయత్నాల్లో విన్యాసాలు చేస్తున్నారు. తాజాగా ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ఎవరి పేరుందో వెతికి మరీ విమర్శలకు దిగుతున్నారు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఇందులో ముందున్నారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతన్న వేళ సమస్యలపై పోరాటం ఆపేశారు. ప్రజల పక్షాలన పోరాడలేక చతికిల పడ్డారు. పార్లమెంట్‌కు రావడం గోల చేయడం, వాకౌట్ చేయడం ఇదీ విపక్షాలు అలవాటు చేసున్న నమూనా. అధికార బిజెపి ఏదయితే కోరుకుంటుందో అదే చేస్తున్నారు. మనదేశంలో జరిగిన దారుణ ఘటనలకు సంబంధించి కాశ్మీర్ ఫైల్స్, కేరళ ఫైల్స్‌పై చర్చ అసవరం లేదు. దేశంలో జరుగుతున్న సమస్యలపై చర్చ పట్టదు. ఉపాధిపతకానికి గాంధీ పేరు తొలగించారని ఆందోళన చేస్తారు. ఇది ప్రజలకు కూడాగుడ్డా పెట్టేది కాదు. నిజానికి ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో రాహుల్ ఓ అసమర్థ నేత అని ఉంది. అది నిజమే అన్నట్లుగా గత పదేళ్లుగా రాహుల్ ప్రజల సమస్యలపై ఒక్కటంటే ఒక్క పోరాటం చేయలేదు. పార్లమెంట్‌లో పోరాడడం లేదు. నాయకత్వ లక్షణాలను పుణికిపుచ్చుకోవడం లేదు. అందుకే కాంగ్రెస్ పార్టీకి ఏమైంది అన్న ఆందోళన కలుగుతోంది. నాయకత్వ సమస్య ఈ పార్టీని పట్టిపీడిస్తున్నది. సుదీర్ఘ కాలం అధికారంలో కొనసాగిన ఆ పార్టీ నాయకత్వం ఇప్పుడు వెలవెలబోవడానికి కారణం కేవలం రాహుల్ అన్నదే గుర్తించాలి. కాంగ్రెస్ పార్టీ జవసత్వాలు పొందడానికి కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ పాదయాత్ర చేసి ఇప్పుడేమో అచేతనంగా ఉండిపోయారు. పార్టీ జవసత్వాలు కోల్పోవడానికి ఆ పార్టీ నాయకత్వం అనుసరిస్తున్న విధానాలే కారణమని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. నవతరం ఆశిస్తున్నది ఏమిటో గుర్తించి అందుకు అనుగుణంగా పార్టీని తీర్చిదిద్దడంలో, విధానాల రూపకల్పనలో కాంగ్రెస్ నాయకత్వం పూర్తిగా విఫలమవుతోంది. వం-ుస ఓటములతో పార్టీ భవిష్యత్తు మసకబారిన సమయంలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసేందుకు కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ పెద్దగా కార్యాచరణ చూపడం లేదు. మోడీ వైపల్యాలను ఎండగట్టడానికి పార్లమెంట్ మంచి వేదిక. పార్లమెంటులో వివిధ అంశాలను లేవనెత్తి వాటిపై చర్చించే అవకాశం ఉంటుంది. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానం కావచ్చు, బడ్జెట్ ప్రసంగం కావచ్చు...వీటిపై చర్చలో ప్రభుత్వ విధానాలను ఏకిపారేయవచ్చు. కానీ దానిని ఉపయోగించు కోవడంలో విపక్షనేతగా రాహుల్ పూర్తిగా విఫలం అయ్యారనే చెప్పాలి. సంబంధం లేని మాజీ ఆర్మీ చీఫ్ నరవాణెళి రాతలను ప్రస్తావిచడం ద్వారా అభాసుపాలయ్యారు. ఎందుకంటే ఆ పుస్తకం ఇంకా అచ్చు కాలేదు. ఇలా వరుస వైఫల్యాలను చూసిన తరవాత కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తు ఉంటుందన్న నమ్మకం కలగడం లేదు. 75 ఏళ్లకు చేరువలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పోటీపడటంలో 50 ఏళ్లు పైబడిన రాహుల్‌గాంధీ ఎందుకు వెనుకబడుతున్నారు. ప్రజలు ఏమి కోరుకుంటున్నారన్నది పట్టించుకోవడం లేదు. వారి ఆలోచన ల్లో వచ్చిన మార్పు ఏమిటి అన్నది పసిగట్టలేకపోవడమే కారణంగా కనిపిస్తోంది. ప్రజల ఆలోచనల్లో వస్తున్న మార్పును గుర్తించడానికి నిరాకరిస్తూ తుప్పు పట్టిన భావజాలాన్నే కొనసాగించడం వల్లనే కమ్యూనిస్టు పార్టీలు అంతర్ధానం అయ్యాయి. వారు ఇప్పటికీ అది గమనించడం లేదు. అమెరికాతో ఒప్పందాన్ని కూడా వ్యతిరేకించడమంటే అంతకు మించిన దౌర్భాగ్యం మరోటి లేదు. ప్రపంచంలో మనదేశం మనుగడ సాగించాలంటే ఒప్పందాలు తప్పవు. ట్రంప్ బెదరింపుల కారణంగా ఇంతకాలం మోడీ నిశ్శబ్దంగా ఉన్నారు. ఇప్పుడు ఒప్పందానికి ఓకే చెప్పిన తరవాత కాంగ్రెస్, కమ్యూనిస్టులు విమర్శలు చేస్తున్నారు. ఇదే వారి నాయకత్వ లోపానికి, అంతర్జాతీయ అవగాహన లేదనడానకి నిదర్శనంగా చూడాలి. ప్రపంచీకరణ కారణంగా కష్టపడే వారికి ఉపాధి అవకాశాలకు కొదవ లేదు. జీవన ప్రమాణాలు కూడా మెరుగుపడ్డాయి. ఫలితంగా మనవాళ్లు ఏదేశమైన వెళ్లి పనిచేసుకోగలుగుతున్నారు. రాజకీయ పార్టీలు ప్రపంచ పరిణామాలకు అనుగుణంగా సాగాలి. అవి మన ప్రజలకు ఎలా ఉపయోగమో ఆలోచన చేయాలి. అలా చేయకపోవడం వల్లనే కాంగ్రెస్, కమ్యూనిస్టులు కాలక్రమంలో మెజారిటీ ప్రజలకు దూరమయ్యారు. యువతరానికి పూర్తిగా దూరమయ్యారు. కాంగ్రెస్ పార్టీలో ఆలోచనాపరులు లోపించారు. ఒకరిద్దరు రాహుల్‌ను కంట్రోల్ చేస్తున్నారు. అందుకే ఆయన ఆలోచనలు ఎంతసేపు మోడీని దింపడమెలా అన్న ధోరణిలో సాగుతున్నారు. మోడీని దింపేముందు మోడీ పనులను నిలదీఏ ప్రయత్నాలు చేయడం లేదు. మోడీని దోషజగా నిలబెట్టే యత్నాలు చేయడం లేదు. తొలి తరం కాంగ్రెస్ నాయకత్వం అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వ రంగాన్ని ప్రోత్సహించింది. ఆ తర్వాత దశలో ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రైవేటీకరణను ప్రోత్సహించారు. పివి నరసింహారావు సంస్కరణ పుణ్యమా అని ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే పేదల సంక్షేమం చేపట్టవచ్చని నమ్మారు. సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగి, మళ్లీ అధికారంలోకి రావాలనుకుంటున్న పార్టీ నాయకుడి చర్యలు కాలానుగుణంగా ఉండడం లేదు. ముత్తాత జవహర్‌లాల్ నెహ్రూ, నాయనమ్మ ఇందిరాగాంధీ, తండ్రి రాజీవ్‌గాంధీ, పివి నరసింహారావు, మన్మోహన్ సింగ్‌లు అనుసరించిన విధానాలను రాహుల్‌గాంధీ అధ్యయనం చేయకపోవడం వల్ల దౌర్భాగ్యంగా చూడాలి. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజల మనోభావాలకు అనుగుణంగా వ్యూహ రచన చేస్తూ భారతీయ జనతా పార్టీని విజయపథంలో నిలబెడుతున్నారు. '75 ఏళ్ల వయసులో కూడా ప్రధాని మోదీ యువతను ఆకర్షించడానికి కారణం ఏమిటన్నది ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్ తన నాయకత్వ పటిమను బలపర్చుకోకుంటే రాణించడం కలష్టమన్న విషయం రాహుల్ ఎంత తొందరగా గుర్తిస్తే అంతమంచిది.

# పోచమ్మ మొక్కు తీరె!

- 22వ వార్డులో 'పోచమ్మ గుడి నిర్మాణం' కోసం 'ముందస్తు బోనం' సమర్పణ
- తరలివచ్చిన 'రాంనగర్' మహిళలు
- బోనమెత్తుకున్న ఐఎంఏ రాష్ట్ర మహిళా డాక్టర్ల అధ్యక్షురాలు స్వీటీ అనూప్





నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య): కోరుట్ల మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డు కౌన్సిలర్ బిజెపి అభ్యర్థి మాడవేణి స్వప్నా-నరేష్ తన ముందస్తు 'పోచమ్మ మొక్కు' చెల్లించుకున్నారు. ఇటీవల వారిపై వచ్చిన నిందారోపణలు దురుద్దేశంతో చేసినవని..తమ సంకల్పం ప్రకారం 'పోచమ్మకు బోనం' సమర్పించుకున్నట్లు మాజీ కౌన్సిలర్ మాడవేణి నరేష్ పేర్కొన్నారు. ఆదివారం బాలాజీ రోడ్ రాంనగర్ హనుమాన్ గుడి నుంచి వెంకటేశ్వర స్వామి దగ్గర గల పోచమ్మ గుడి వరకు నరేష్ బోనం ఎత్తుకొని సమర్పించారు. 22 వార్డు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 'పోచమ్మ గుడి' నిర్మించడానికి కట్టుబడి ఉన్నామని మరోసారి ఆయన ప్రకటించారు. ముందస్తుగా తాము ఈ 'బోనం' సమర్పించి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నామని పేర్కొన్నారు.వీరి వెంట వార్డుకు చెందిన దాదాపు 450 మంది వరకు మహిళలు ఊరేగింపులో పాల్గొన్నారు.డప్పుల చప్పుల్లు.. నృత్యాలతో పోచమ్మ బోనాన్ని ఊరేగింపు నిర్వహించారు.

### బోనమెత్తుకున్న ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షురాలు

ఇందులో ప్రత్యేకించి చెప్పుకోవాల్సిన విశేషమేంటంటే.. మాడవేణి స్వప్నా-నరేష్ 'పోచమ్మ మొక్కు'తీర్చేందుకు తీసిన 'బోనాన్ని' ఐఎంఏ రాష్ట్ర మహిళా వైద్యుల అధ్యక్షురాలు స్వీటీ అనూప్ ఎత్తుకున్నారు. మొక్కుచెల్లించుకున్న అనంతరం ఆ మహిళలంతా మూకుమ్మడిగా వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నిజామాబాద్ ఎంపీ అరవింద్ నిర్వహించిన 'కార్నర్' సభకు హాజరయ్యారు.







# బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- కంజర్ల రేణుకను భారీ మెజారిటీతో గెలిపించాలి
- ఎమ్మెల్యే గంగుల కమలాకర్
- 13వ డివిజన్‌లో ఇంటింట విస్తృత ప్రచారం




**నేటి సాక్షి, కరీంనగర్:** "కరీంనగర్ నగరాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేసిన ఘనత బీఆర్‌ఎస్ పార్టీదేనని, ఆ అభివృద్ధి కొనసాగాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటేయాలి" అని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం 13వ డివిజన్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థి కంజర్ల రేణుకకు మద్దతుగా ఆయన విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో కరీంనగర్ రూపురేఖలు మారిపోయాయని, భవిష్యత్తులోనూ నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. 13వ డివిజన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కంజర్ల రేణుకను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.

### మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించండి

అభ్యర్థి కంజర్ల రేణుక మాట్లాడుతూ.. తనను డివిజన్ ప్రజలు తమ బిడ్డగా, అక్కాచెల్లిగా ఆదరించాలని వేడుకున్నారు. "మీ అందరి ఆదరాభిమానాలు, ప్రోత్సాహంతో మీ మనిషిగా మీ కష్టసుఖాల్లో తోడుంటాను. 13వ డివిజన్ సమగ్ర అభివృద్ధి కోసం నాకు ఒక్క అవకాశం ఇవ్వండి" అని కోరారు. ఎమ్మెల్యే గంగుల మార్గదర్శకత్వంలో డివిజన్‌లోని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్, కంజర్ల రేణుక డివిజన్ పరిధిలోని ప్రతి గడపకూ వెళ్లి ఓటర్లను కలుసుకున్నారు. పార్టీ శ్రేణులు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున ఈ ప్రచారంలో పాల్గొని 'కారు' గుర్తుకు మద్దతుగా నినాదాలు చేశారు. ప్రజలు ఇస్తున్న ప్రోత్సాహం చూస్తుంటే 13వ డివిజన్‌లో బీఆర్‌ఎస్ విజయం ఖాయమని నేతలు ధీమా వ్యక్తం చేశారు.







## ప్రజలతో నిత్యం మమేకం

### నా హామీ..

5వ వార్డులో సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేస్తాను. మీకోసం 'సేవా కేంద్రం'గా అది పనిచేస్తుంది. బీజేపీ అధిష్టానం ఇచ్చే ఆదేశాల మేరకు పార్టీ పరంగా, ఆధ్యాత్మికంగా, దేశం కోసం, ధర్మం కోసం నిలబడతాను. నా భర్త సోరుపాక రమేష్ అడుగుజాడల్లో నడుస్తూ... రోజూ వార్డు ప్రజలతో మమేకమై ఉంటానని..ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను.నమ్మకమే నా బలం నేను మాటలకే కాదు... మీ నమ్మకానికి జవాబు చెప్పే పనులకు కట్టుబడి ఉన్నాను. 'నన్ను గెలిపిస్తే' కోరుట్ల 5వ వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తాను. మీ కష్టమే నా బాధ్యత... మీ గౌరవమే నా లక్ష్యం.!



# 'కౌన్సిలర్'గా గెలిపిస్తే

## మన 'ఐదో వార్డు'కు ఏం చేస్తానంటే!!



5వ వార్డు ప్రధాన దారి డ్రైనేజీ లేక..



## సేవనే సంకల్పంగా.. అభివృద్ధినే లక్ష్యంగా..

## కోరుట్ల 5వ వార్డు ప్రజల ముందుకు మీ 'సోరుపాక రమాదేవి-రమేష్'




"నేను అధికారానికి కాదు.. బాధ్యతకు పోటీ చేస్తున్నాను. పదవికి కాదు.. ప్రజల సమస్యలకు పరిష్కారానికి నా పేరు బ్యాలెట్‌పై పెట్టాను. కోరుట్ల మున్సిపాలిటీ 5వ వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్య నాకు తెలుసు.! ఎందుకంటే నేను మీ మధ్యే ఉన్నాను. ఏళ్లుగా ఈ వార్డులో ప్రజాసేవలో నిమగ్నమైన నా భర్త 'సోరుపాక రమేష్' అడుగుజాడల్లో నడుస్తూ, ఇప్పుడు మీ ముందుకు ఒక బాధ్యతగా వచ్చాను.గృహిణినైనా సరే.. నా ఇంటి నాలుగు గోడలకే పరిమితం కాలేదు. 'రిజర్వేషన్' వల్ల బీజేపీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచినా.. నా 'సంకల్పం' మాత్రం ఎన్నో ఏళ్లుగా ప్రజల కష్టాల నుంచే రూపుదిద్దుకుంది.మన వార్డుల్లో మంచి రహదారులు కావాలి.. భద్రత కావాలి.. ఉపాధి కావాలి.. గౌరవంగా జీవించే హక్కు కావాలి.. ఈ అన్నిటికీ పరిష్కారం చూపాలనే ధైర్యమే నన్ను మీ ముందుకు తీసుకొచ్చింది. 'నన్ను గెలిపిస్తే.. 'నేను మాటలతో కాదు, పనులతో మాట్లాడతాను.మీ నమ్మకాన్ని అభివృద్ధిగా మార్చుతాను. మీ సమస్యలను నా బాధ్యతగా స్వీకరిస్తాను.."

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)

### ప్రజా సేవ నుంచే నా ప్రయాణం..

నా రాజకీయ ప్రయాణం ఈరోజు మొదలైంది కాదు. విద్యార్థి దశ నుంచే భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై, కార్యకర్తగా ప్రజల్లో పనిచేసిన నా భర్త సోరు-పాక రమేష్ అనుభవమే నా బలం. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పాల్గొని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి ఆయన. అపదలో ఉన్నవారికి ఆలోచించకుండా సహాయం చేయడం, నిత్యావసర సరుకులు అందించడం, అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం ఆయనకు అలవాటు. గత మున్సిపల్ ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి ఎదురైనా.. ప్రజల నుంచి దూరం కాలేదు. అదే ప్రజలతో మమేకమై ఉండే జీవనశైలి నన్ను కూడా ప్రజాసేవ వైపు నడిపించింది.





యెకీన్‌పూర్ నుండి ఎల్లమ్మ గుడి తోవ

### సదుపాయాలే నా ప్రథమ లక్ష్యం

కోరుట్ల 5వ వార్డులో మౌలిక సదుపాయాల లోపం ఎన్నో సమస్యలకు కారణమవుతోంది. అందుకే ముందుగా వార్డు అభివృద్ధిపై దృష్టి పెట్టాను. అసంపూర్తిగా ఉన్న సీసీ రోడ్లను పూర్తి చేయడం, పాత రోడ్లను మరమ్మత్తు చేయడం, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడం నా తొలి ప్రాధాన్యత. ప్రధాన కూడళ్లలో హై మాస్ట్ లైట్లు ఏర్పాటు చేసి రాత్రి వేళ భద్రత కల్పిస్తాను. బస్టాండ్ పరిసరాల్లో లైటింగ్ సౌకర్యం పెంచి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాను.



### శ్మశాన వాటిక - శాశ్వత పరిష్కారం

ఈ వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న అత్యంత బాధాకరమైన సమస్య స్మశాన వాటిక లేకపోవడమే. అద్దె ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలు, దురదృష్టవశాత్తు ఎవరికైనా మ-రణం సంభవిస్తే... ఇంటి ఓనర్ల అభ్యంతరాలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ బాధ మాటల్లో చెప్పలేనిది. అందుకే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా 'ముక్తి నిలయం' నిర్మించాలని నిర్ణయించుకున్నాను. స్మశాన వాటికకు పూర్తి స్థాయిలో రహదారి నిర్మించి, గౌరవప్రదమైన అంత్యక్రియలకు అవకాశం కల్పించడమే నా సంకల్పం.





యెకీన్ రహదారి నుండి మల్లన్న గుడి తోవ



## సామాజిక భద్రత

### అర్హుల హక్కులు వారికి చేరేలా..

ఇల్లు లేని నిరుపేదలకు గృహాలు ఇప్పించేందుకు కృషి చేస్తాను. పెన్షన్ రాని వృద్ధులు, బీడీ కార్మికులు, వికలాంగులకు ప్రభుత్వ పథకాలు అందేలా నిరంతరం పోరాడతాను. కుల సంఘాల భవనాల నిర్మాణానికి సహకరిస్తాను. యెకీన్ పూర్ మెయిన్ రోడ్ నుంచి మల్లన్న దేవాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణం, 'యెకీన్ పూర్ ఎల్లమ్మ' రోడ్డుకు మరమ్మత్తులు చేయించడమే నా లక్ష్యం. అవసరమైన ప్రతీ చోటా సిసి రోడ్ అభివృద్ధికీ ప్రత్యేకంగా కృషి చేస్తాను.

## అందరికీ సమాన ప్రాధాన్యం

మహిళా సంఘాల కోసం ప్రత్యేక సంఘ భవనం నిర్మించి, మహిళ లు ఆర్థికంగా, సామాజికంగా బలపడేలా చర్యలు తీసుకుంటాను. వా ర్డులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి యువత ఆరోగ్యంపై దృష్టి పెట్టుతా. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను తీసుకొస్తాను. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా పాఠశాలల సమస్యలను పరిష్కరిస్తాను. అంగన్వాడి కేంద్రాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చి, చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాను.







# దివ్యాంగుడు కాదు.. దివ్యమైన మనసున్నోడు!

## దేశం కోసం.. ధర్మం కోసం.. తన వార్డు కోసం..



- బీజేపీ నుంచి 23 వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా బరిలోకి..
- ఆటో డ్రైవర్ నుంచి కౌన్సిలర్ ఆశావహుడిగా 'చెట్టిపల్లి ఓం ప్రకాష్'
- సేవే తన రాజకీయ అజెండా.. మాటల కంటే పనులతోనే ప్రచారం

"వికలాంగత్వాన్ని తన బలహీనతగా కాకుండా, సమాజ సేవకు ప్రేరణగా మార్చుకున్న వ్యక్తి 'చెట్టిపల్లి ఓం ప్రకాష్'. మధ్యతరగతి కుటుంబానికి చెందిన సాధారణ ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న ఆయన, ఇప్పుడు కోరుట్ల మున్సిపాలిటీ 23వ వార్డులో బిజెపి నుంచి కౌన్సిలర్‌గా ఎన్నికల బరిలో నిలిచి ప్రజల దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఆర్భాటం లేని మాటలు, పెద్ద పెద్ద హామీలకు దూరంగా... తన గత సేవలే తనకు ప్రచారంగా మారిన అరుదైన అభ్యర్థిగా ఓం ప్రకాష్ పేరు వినిపిస్తోంది.!

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)



### ఆటో డ్రైవర్ జీవితం.. సేవతో ముడిపడ్డ ప్రయాణం

ఏళ్ల తరబడి ఆటో డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగించిన చెట్టిపల్లి ఓం ప్రకాష్‌కు ప్రజాసేవ కొత్తది కాదు. ఎసుమణి గుట్టలో నివాసం ఉండే ఆయన, హనుమాన్ నగర్, ఆదర్శనగర్, దేశాయినగర్, పద్మపురివాడ, గోవిందగిరినగర్, ముత్యాలవాడ ప్రజలకు అందుబాటులో ఉండడం అలవాటుగా మార్చుకున్నారు. రోజూ ఆటో నడుపుతూ కనిపించే ఈ సాధారణ వ్యక్తి వెనుక ఉన్న సేవా హృదయం స్థానికులకు ఇప్పటికే బాగా తెలుసు.

### వికలాంగుల కష్టాలు.. అనుభవంతో తెలిసిన వేదన

తానే వికలాంగుడిగా జీవిస్తూ ఎదుర్కొన్న సమస్యలే, ఓం ప్రకాష్‌ను ప్రజా ప్రతినిధిగా మారాలన్న ఆలోచన వైపు నడిపించాయి. దివ్యాంగులు ఎదుర్కొనే సమస్యలు కేవలం పత్రాల్లో ఉండవని,



వాటి వెనుక ఉన్న బాధను తన జీవిత అనుభవాల ద్వారానే తెలుసుకున్న ఆయన, "వారికి స్వరం కావాలి" అన్న సంకల్పంతో ఎన్నికల రాజకీయాల్లో అడుగుపెట్టారు. ఇది అధికార ఆశ కాదు.. ప్రతినిధిత్వం కోసం చేసిన ప్రయత్నమని స్థానికులు చెబుతున్నారు.

### ఆకలి బాధను చూసి ఆగని మనసు

పెండ్లిళ్లు, ఫంక్షన్లలో మిగిలిపోయే ఆహారం వృథా కాకూడదనే ఆలోచనతో, పని మధ్యలోనైనా ఆటో తీసుకెళ్లి తన సొంత ఖర్చులతో ఆహారాన్ని తెచ్చి నిరుపేదలకు పంచడం ఓం ప్రకాష్ నిత్యజీవితంలో భాగమే. ఇది ఒకటి, రెండు సార్లు జరిగిన సంఘటన కాదు. "ఆయన అలా చేయడం మేము ఎన్నిసార్లో చూశాం" అని స్థానికులు గుర్తుచేసుకుంటున్నారు. ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడమే తనకు అత్యంత పెద్ద సంతృప్తి అని ఆయన చెబుతారు.

### వృద్ధులకు ఉచిత ప్రయాణం..

ఆటో నడుపుతున్న సమయంలో రోడ్డుపై ఒంటరిగా నడుస్తున్న వృద్ధులు కనిపిస్తే, "అమ్మా.. బాపూ.. కూర్చో" అంటూ ఆత్మీయంగా పిలిచి ఆటోలో కూర్చోబెట్టుకోవడం ఆయన సహజ స్వభావం. రూపాయి తీసుకోకుండా, వారు చేరాల్సిన చోటికి ఉచితంగా తీసుకెళ్లే ఈ చిన్నచిన్న మానవీయ చర్యలే ఆయనను ప్రజలకు మరింత దగ్గర చేశాయి. మాటలకంటే పనులతోనే నమ్మకం సంపాదించిన వ్యక్తిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది.

### రక్తదానం నుంచి సర్టిఫికేట్ల వరకూ సేవా విస్తృతి

సామాజిక బాధ్యతగా ఇప్పటివరకు ఏడు సార్లు రక్తదానం చేసిన ఓంప్రకాష్, రెండు సార్లు ప్లేట్లెట్స్ కూడా దానం చేశారు. నిరుపేదలకు బట్టల సహాయం చేయడం, దివ్యాంగులకు రైలు ప్రయాణ పాస్‌లు ఇప్పించడం, అత్యవసర సమయంలో వివిధ ప్రభుత్వ సర్టిఫికేట్లు పొందడంలో సహకరించడం వంటి సేవా కార్యక్రమాలు ఆయన చేతుల మీదుగా జరిగాయి. ఇవన్నీ రాజకీయ లాభం కోసం కాకుండా, మానవత్వంతో చేసిన సేవలుగా స్థానికులు పేర్కొంటున్నారు.

### ఇంటింటి ప్రచారం.. హృదయాన్ని తాకే మాటలు

ఇప్పుడు అదే సేవా భావంతో మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన ఆయన, 23వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఆత్మీయంగా పలకరిస్తున్నారు. "వికలాంగుడైన నాకు మీరు అవకాశం ఇస్తే, వికలాంగులకే కాదు... ప్రతి ఒక్కరికీ న్యాయంగా సేవ చేస్తాను. అమ్మా.. నాకు ఓటు వేయండి" అంటూ వినయంగా అభ్యర్థిస్తున్నారు. మాటల్లో ఆర్భాటం లేదు.. హామీల జాబితా లేదు.. కానీ గతంలో చేసిన సేవలే ఆయన మాటలకు బలంగా నిలుస్తున్నాయి.

### వికలాంగుల ఆశగా మారిన పోటీ.!

ఓం ప్రకాష్‌కు మద్దతుగా ఇతర వికలాంగులు కూడా ముందుకు వచ్చి ఆయన వెంట బైక్‌లపై తిరుగుతూ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ఇది కేవలం ఒక అభ్యర్థి గెలుపు కోసం కాకుండా, తమలాంటి వారికి ప్రతినిధిత్వం కావాలన్న ఆశగా మారిందని వారు చెబుతున్నారు. "మా బాధలను అర్థం చేసుకునే వ్యక్తి ఆయన మాత్రమే" అని వారు స్పష్టం చేస్తున్నారు.

### ఇక 23 వార్డు ప్రజల చేతుల్లోనే తీర్పు.!

సాధారణ ఆటో డ్రైవర్‌గా జీవితం సాగిస్తూ, సేవనే తన లక్ష్యంగా మార్చుకున్న చెట్టిపల్లి ఓం ప్రకాష్ ప్రయాణం ఇప్పుడు కోరుట్లలో చర్చనీయాంశంగా మారింది. అధికారం కోసం కాదు... సేవ కోసం రాజకీయాల్లోకి వచ్చిన ఈ అభ్యర్థిని ప్రజలు ఎలా ఆదరిస్తారన్నదే ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఆయన నిజాయితీకి, మానవీయతకు ప్రజల మద్దతు లభిస్తుందా.? లేదా అనే ప్రశ్నకు సమాధానం త్వరలో వెలువడనుంది!










# అవకాశం ఇవ్వండి

## అభివృద్ధి చేసి చూపిస్తా!




- నమ్మినోళ్లు నట్టేట ముంచినా.. వార్డు ప్రజలే నా వాళ్లని ముందుకొచ్చిన సహృదయురాలు
- సేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్న కోరుట్ల 1వ వార్డు స్వతంత్ర అభ్యర్థి
- దివ్యాంగురాలైనప్పటికీ వెనుకడుగు వేయని సంకల్పబలం

1

దివ్యాంగత్వాన్నే తన బలంగా మలచుకుని, 'స్వతంత్రం'గా బరిలోకి దిగింది వడ్లకొండ జ్యోతి శ్రీనివాస్.! ఆమె గెలుపు కోరుట్ల మున్సిపాలిటీ 1వ వార్డు ప్రజలకు అభివృద్ధి, సామాజిక న్యాయం, సేవల మలుపు తీసుకొచ్చే అవకాశం. ఆమె హామీలు కేవలం వాగ్దానాలు కాదు..ఇప్పటికే చేసిన కృషి ఆధారంగా భవిష్యత్తుకు బలమైన హామీలు. ఓటర్లలో స్ఫూర్తి రగిల్చే ఈ ధైర్యవంతురాలు వార్డును మార్చేసేలా సమరానికి సిద్ధమైంది.! వార్డు అభివృద్ధే లక్ష్యంగా, ప్రజా సేవే జీవిత ధ్యేయంగా ముందుకు సాగుతున్న స్వతంత్ర అభ్యర్థి వడ్లకొండ జ్యోతి శ్రీనివాస్ నేత... తన జీవిత పరిమితులను సైతం జయిస్తూ ఓటర్లలో కొత్త స్ఫూర్తిని నింపుతున్నారు. దివ్యాంగురాలైనప్పటికీ ఎక్కడా వెనకడుగు వేయకుండా, ఇప్పటికే అనేక సమస్యలకు పరిష్కారాలు చూపించిన ఆమె, గెలిస్తే మరింత సమగ్ర అభివృద్ధిని సాధిస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నారు.!

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)



### ప్రజల కష్టాలు తెలుసుకున్న నాయకత్వం

తన వార్డులోని ప్రతి కుటుంబ సమస్యను తన సమస్యగా భావిస్తూ ముందుకు సాగుతున్న జ్యోతి శ్రీనివాస్ నేత, ఇప్పటి వరకు అనేక సంక్షేమ కార్యక్రమాల్లో కీలకంగా పనిచేశారు. నక్కలగుట్ట ప్రాంతంలో వడ్డె ఓబన్న విగ్రహాన్ని తన స్వంత ఖర్చులతో ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించి, స్థానికుల మనసులు గెలుచుకున్నారు. అదే విధంగా, మొదటి వార్డులో రేషన్ షాపు ఏర్పాటు కోసం ఇప్పటికే కృషి చేసి, ప్రజలకు నిత్యావసరాలు సులభంగా అందేలా చర్యలు చేపట్టారు.







### ఆరోగ్యం - విద్యకు తొలి ప్రాధాన్యం

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మొదటి వార్డులో ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో నిరంతరం ప్రయత్నాలు చేస్తున్న ఆమె, పేద ప్రజలకు వైద్య సేవలు దగ్గర య్యేలా చూస్తున్నారు. నక్కలగుట్ట ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల లేకపోవడంతో విద్యకు దూరమైన పరిస్థితిని గుర్తించి, అక్కడ స్కూల్ ఏర్పాటు అయ్యే లా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గతంలో చైల్డ్ వెల్ఫేర్ శాఖ సమ్మతితో భిక్షాటనకు దిగిన పిల్లలను తిరిగి వారి తల్లిదండ్రులకు అప్పగించడం లోనూ ఆమె పాత్ర కీలకమైంది.

### సంక్షేమ పథకాల అమలులో ముందంజ

పింఛన్లు రాని అర్హులందరికీ ఇప్పించే బాధ్యత తనదేనని చెబుతున్న జ్యోతి శ్రీనివాస్ నేత, ఇప్పటికే అనేక మందికి పెన్షన్లు మంజూరు అయ్యేలా చేశారు. వికలాంగులకు సదరం సర్టిఫికెట్లు ఇప్పించి, వారికి పింఛన్లు వచ్చేలా చర్యలు తీసుకున్నారు. కార్మికులకు లేబర్ కార్డులు, బీడీ కార్మికులకు పెన్షన్, పీఎఫ్ లో ఉన్న తప్పులను ప్రత్యేక ఆధార్ కేంద్రాల ద్వారా సరిచేసేలా కృషి చేస్తున్నారు.

### మౌలిక సదుపాయాలే అభివృద్ధి పునాది

వార్డులో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణం, పాత డ్రైనేజీల మరమ్మతులకు ప్రాధాన్యం ఇస్తామని ఆమె తెలిపారు. రోడ్ల నిర్మాణం వల్ల ఇళ్లలోకి వర్షపు నీరు చేరుతున్న సమస్యను మున్సిపల్ అనుమతులతో శాశ్వతంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే పెండింగ్‌లో ఉన్న సంఘ భవనాలకు నిధులు మంజూరు చేయించి నిర్మాణాలు పూర్తి చేయిస్తానని స్పష్టం చేశారు.

### భద్రత - మానవీయత కలిసిన సేవా దృక్పథం

వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి భద్రత పెంచడమే కాకుండా, మంచి నీటి సమస్య లేని వార్డుగా తీర్చిదిద్దుతానని తెలిపారు. అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇళ్ల పట్టాలు ఇప్పించే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పేద వృద్ధులు మ రణిస్తే తనవంతు సహాయంగా రూ.5,000 అంది స్తానని, వార్డులోని ఆడపిల్ల పెళ్లికి తన తోబుట్టువుగా కట్నం కింద రూ.10,016 అందిస్తానని ప్రకటించి, ప్రజల్లో విశేష స్పందన పొందుతున్నారు.

### స్ఫూర్తిగా మారిన దివ్యాంగ నాయకత్వం

దివ్యాంగురాలైనప్పటికీ సంకల్పబలం, సేవాభావంతో ముందుకు సాగుతున్న వడ్లకొండ జ్యోతి శ్రీనివాస్ నేత, మాటలకే పరిమితం కాకుండా చేతల్లో చూపిన నాయకురాలిగా ఓటర్లలో ఆశలు రగిలిస్తున్నారు. "నా గెలుపు నా వ్యక్తిగత విజయం కాదు.. వార్డు ప్రజల అభివృద్ధికి నాంది" అని ఆమె చెప్పిన మాటలు, ఈ ఎన్నికల్లో ఆమెను ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి.














# పాత్రికేయుడే.. పాలకుడైతే!?

## యువత గొంతుక - రాజకీయాలకు అర్థం మార్చాలన్న ఒక ఆలోచనకు శ్రీకారం చుట్టిన 'ఎడ్ల నవీన్'

- ఆస్తుల కోసం కాదు.. ప్రజల కోసం రాజకీయాలు చేయాలనే సంకల్పం
- ప్రజాసేవనే జీవితాశయంగా ఎంచుకున్న యువ నాయకుడి ప్రయాణం ఇది..

**జస్ట్ యాదృచ్ఛికంగా 20 ఏళ్ల క్రితం 'తండ్రీ స్వతంత్ర అభ్యర్థిగా గౌను గుర్తే'**


**ఇప్పుడు 'తనయుడూ స్వతంత్ర అభ్యర్థే - ఇతనికీ గౌను గుర్తే.!**

**విద్యావంతులనే ఎన్నుకోమని ఇంటింటా ప్రచారం**





కీ.శే. ఎడ్ల గంగాధర్ స్వతంత్ర అభ్యర్థి ఎడ్ల నవీన్ తండ్రి




రాజకీయాల్లోకి వస్తే ఆస్తులు పెరుగుతాయనే అభిప్రాయం సమాజంలో బలంగా వేళ్లూనుకుంది. కానీ ఆ అభిప్రాయానికి ప్రశ్నార్థకంగా నిలుస్తూ, రాజకీయాలంటే అధికారానికి దారి కాదు.. ప్రజాసేవకు మార్గమని నిరూపించాలనే సంకల్పంతో ప్రజాక్షేత్రంలోకి అడుగుపెట్టిన యువత గొంతుక ఇది. ప్రశ్నలు వేయడమే కాదు.. వాటికి సమాధానాలు వెతుక్కుంటూ, వ్యవస్థ మారాలంటే రాజకీయాల ద్వారానే సాధ్యమన్న నమ్మకంతో ముందుకు సాగుతున్న ఒక ఆదర్శవంతమైన ఆలోచనకు ఇది ప్రతిరూపం.ప్రశ్నలు వేయడం పాత్రికేయుడి స్వభావం. ఆ ప్రశ్నలకు సమాధానాలు వెతకడం ఒక బాధ్యతాయుత పౌరుడి లక్షణం. ఆ రెండు కలిసినప్పుడు పుట్టిన ఆలోచనే - ప్రజాక్షేత్రంలోకి దిగాలన్న ఈ యువత గొంతుక. అతనే 'ఎడ్ల నవీన్'.! పాత్రికేయుడే..పాలకుడైతే.? ఎలా ఉంటుందన్నదానిపై 'నేటి సాక్షి' ప్రత్యేక కథనం

- నేటి సాక్షి, కోరుట్ల (రాధారపు నర్సయ్య)

### ఎంబీఏ చదువుతూనే మొదలైన ప్రజాసేవ దారి!

ప్రజాసేవ చేయాలనే ఆకాంక్ష అకస్మాత్తుగా పుట్టింది కాదు. ఎంబీఏ చదివే రోజుల్లోనే తన దారి ఇదేనని నిర్ణయించుకున్నాడు. మంచి ఉద్యోగం సంపాదించడమే జీవిత లక్ష్యం కాదు.. సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా మారడమే నిజమైన విజయమన్న ఆలోచన ఆయనను రాజకీయాల వైపు నడిపించింది. వివక్ష లేని సమాజ నిర్మాణం జరగాలంటే ఈ వ్యవస్థలో మార్పు అవసరమని, ఆ మార్పు రాజకీయాలతోనే సాధ్యమని ఆయన గట్టిగా నమ్మారు.



### రాజకీయాలు అంటే సేవే.. వ్యాపారం కాదు!

రాజకీయాల్లోకి వస్తే సంపద పెరగాలన్న దృష్టికోణం ఈ తరం యువతను రాజకీయాలకు దూరం చేస్తోంది. కానీ సేవ చేస్తే ఆస్తులు తగ్గాలి కానీ పెరగకూడదన్న స్పష్టమైన తత్వంతో ఈ యువ నాయకుడు ముందుకు వచ్చాడు. మన చుట్టూ ఉన్న ఎన్నో సమస్యలను రోజూ చూస్తూనే ఉన్నాం. కానీ వాటిని పట్టించుకుని పరిష్కరించే వారు ఎందుకు లేరు? నిస్వార్థంగా పనిచేసే నాయకులు ఎందుకు అరుదయ్యారు? ఇలాంటి ప్రశ్నలే తనను ప్రజాక్షేత్రంలోకి నడిపించాయని ఆయన స్పష్టంగా చెబుతున్నారు.

### నాయకుడవ్వాలంటే ముందుగా ప్రజలను తెలుసుకోవాలి

నాయకుడవ్వడం అంటే నినాదాలు చేయడం కాదు.. ప్రజల జీవితాలను అర్థం చేసుకోవడమని ఈ యువ నాయకుడి నమ్మకం. అందుకే కోరుట్ల పట్టణ పరిధిలో గత రెండేళ్లుగా విస్తృతంగా తిరుగుతూ ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకున్నారు. వాళ్ల కష్టాలు, బాధలు, అవసరాలు ఏంటి? ఏ సమస్యకు ఎవరి వద్ద పరిష్కారం దొరుకుతుంది? ఏ అధికారులతో సంప్రదింపులు జరపాలి? ఈ సమాజంలో ఎలాంటి వ్యక్తులతో నడవాలి? అన్న ప్రతి అంశంపై లోతైన అధ్యయనం చేశారు. ఈ అనుభవమే తనను మరింత బాధ్యతాయుతంగా మలిచిందని అంటున్నారు.



### 'మా నాన్నే నా స్ఫూర్తి' రాజకీయ అవగాహనకు మూలం

తన జీవితాన్ని అత్యంత ప్రభావితం చేసిన వ్యక్తి తన తండ్రి 'ఎడ్ల గంగాధరే'నని గర్వంగా చెబుతున్నారు. రాజకీయాలపై అవగాహన కల్పించడమే కాదు.. ఉద్యోగం కంటే ఒక రాజకీయ నాయకుడు తలుచుకుంటే ఈ సమాజానికి ఎంతో మేలు చేయగలడని నమ్మకం కలిగించినవారు ఆయనే. తండ్రి ఆకాంక్ష, సహకారమే తనను ఈ దారి మీద నిలబెట్టిందని, కొన్ని సందర్భాల్లో ఎదురైన రాజకీయ ఒత్తిళ్లే తనను మరింత దృఢంగా మార్చాయని ఆయన భావిస్తున్నారు.





### యువతకు ఆసక్తి ఉంది.. భయమే అడ్డు.!

యువత రాజకీయాలపై ఆసక్తి చూపడం లేదన్నది పూర్తిగా తప్పు అభిప్రాయమని ఆయన అంటున్నారు. ఆసక్తి ఉంది కానీ ధనబలం లేకుండా రాజకీయాల్లో నిలబడలేమన్న భయమే వారిని వెనక్కి నెట్టేస్తోందని స్పష్టంగా చెబుతున్నారు. ఆ భయాన్ని పోగొట్టాలంటే నిజాయితీగా పనిచేసే నాయకులు ముందుకు రావాలన్నది ఆయన అభిప్రాయం.

### వార్డు పాలనలో ప్రజాస్వామ్యం - వార్డు సభల ఆలోచన

ఎనిమిదవ వార్డులో ప్రతి నెల నిర్ణీత తేదీన వార్డు సభ నిర్వహించి, కాలనీ స్థాయి సమస్యలను అక్కడికక్కడే చర్చించి పరిష్కారం చూపాలన్నది ఆయన దృష్టి. పాలన ప్రజల మధ్య నుంచే సాగాలన్న ఆలోచనకు ఇది నిదర్శనం. ప్రజలు నేరుగా పాల్గొనే విధంగా వార్డు పరిపాలనను పారదర్శకంగా నడిపించాలన్నది ఆయన సంకల్పం.

### ఆడబిడ్డకు గౌరవం - 'మహాలక్ష్మి' కానుక

8వ వార్డులో ఆడబిడ్డ జన్మించిన ప్రతి ఇంటికి తన వంతుగా కానుక అందించి, ఆడపిల్ల పుట్టుకను పండుగలా మార్చాలన్నది ఆయన ఆశయం. సమాజంలో ఆడబిడ్డకు భరోసా, గౌరవం కల్పించాలన్న ఆలోచన ఈ కార్యక్రమంలో స్పష్టంగా కనిపిస్తుంది.

### ఆరోగ్యం, మౌలిక సదుపాయాలపై స్పష్టమైన దృష్టి.!

ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆరోగ్య శిబిరాలు నిర్వహించి ప్రజల ఆరోగ్యంపై దృష్టి పెట్టాలన్నది ఆయన ప్రణాళిక. సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ సమస్యల పరిష్కారం వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తానని చెబుతున్నారు. మహిళలు, వృద్ధులు, వికలాంగులు పెన్షన్ కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఇంటివద్దే సేవలు అందించాలన్నది ఆయన ఆలోచన.

### యువతను సరైన దారిలో నడిపించాలనే ప్రయత్నం

వార్డులోని యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలంటే క్రీడలు, వ్యాయామానికి అవకాశం కల్పించాలన్న ఉద్దేశంతో ఓపెన్ జిమ్ నిర్మాణం, క్రీడా పోటీలు నిర్వహించాలన్న లక్ష్యాన్ని పెట్టుకున్నారు. ఆరోగ్యవంతమైన యువతే ఆరోగ్యవంతమైన సమాజానికి పునాది అన్న నమ్మకమే దీనికి ఆధారం.

### డంప్ యార్డ్ సమస్య - ఎనిమిదవ వార్డుకు పెద్ద శాపం

ఆదర్శ నగర్ నుంచి చిన్న తోట వాడ వరకు విస్తరించిన ఈ వార్డులో అతిపెద్ద సమస్య డంప్ యార్డ్. స్క్రాప్, టైర్లు కాల్చడం వల్ల తీవ్ర కాలుష్యం ఏర్పడుతూ ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేస్తోంది. ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యాల్లో ఒకటిగా ఆయన స్పష్టం చేస్తున్నారు.

### స్థానికుడిగా.. ఒకే కుటుంబంగా..

మూడు టర్మ్‌లు ఎస్టీ రిజర్వేషన్‌లో ఉన్నప్పటికీ అభివృద్ధికి నోచుకోని ఈ వార్డును ముందుకు నడిపించాలన్నది ఆయన ఆకాంక్ష. ప్రజలతో ముఖపరిచయం లేకుండా పాలన సాగిన రోజులకు ముగింపు పలికి, అందరినీ ఒకే కుటుంబంగా మలచి కలిసికట్టుగా జీవించాలన్న పిలుపునిస్తున్నారు. తాను స్థానికుడినన్న భావనే తనకు బలం అంటున్నారు.

### విద్యావంతుడిని ఎన్నుకోండి

ప్రజాసేవ చేయాలనే తపన ఉన్నవారికే రాజకీయాల్లో చోటు ఇవ్వాలని, ఆస్తులు కాపాడుకోవడం కోసం కాదు.. ప్రజల జీవితాలు మార్చడం కోసం రాజకీయాల్లోకి రావాలని ఈ యువ నాయకుడు స్పష్టమైన సందేశం ఇస్తున్నారు. ఇది ఒక వ్యక్తి ఆశయం మాత్రమే కాదు.. మార్పు కోరుతున్న యువత గొంతుక..!

### జస్ట్ యాదృచ్ఛికం.!

అప్పుడప్పుడూ కొన్ని విషయాలు గమనిస్తే అనుకోకుండా ఒకే రకంగా ఉంటుంటాయి.! ఇక్కడ సందర్భోచితంగా చెప్పుకోవాల్సిందేంటంటే.? ప్రస్తుతం 8వ వార్డులో 'స్వతంత్ర' కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎడ్ల నవీన్‌కు 'గౌను' గుర్తు వచ్చింది. కాగా.. ఆయన తండ్రి ఎడ్ల గంగాధర్ కూడా 2005 మున్సిపల్ ఎన్నికల్లో 'స్వతంత్ర' అభ్యర్థిగా 'గౌను' గుర్తుపైనే పోటీ చేయడం గమనార్హం.అప్పుడు ఆయన స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారు.కానీ.. తాను ఈసారి ఖచ్చితంగా విజయం సాధించి 'మా నాన్న కల'ను నిజం చేసి వార్డు ప్రజలకు 'చేదోడు-వాదోడు'గా ఉంటానని ప్రామిస్ చేస్తున్నారు.!

Printed, Published and Owned by **SHAIK FAREED,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 6-1-303, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SHAIK FAREED.** RNI NO : **TGTEL/25/A1737** Email: netisakshinews@gmail.com. Phone No: **9119949944, 9666052221**